

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ

బచ్చన్నపేట, ఏప్రిల్ 15 : మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు బొమ్మెన అరుణ ఆంజనేయులు తండ్రి గణపతి ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు. గణపతి మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, యూత్ అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గందమల్ల నరేందర్, నాయకులు సిద్ధిరాంరెడ్డి, ఆజీం, గోవర్ధన్‌రెడ్డి, విజయ్, పుల్లయ్య, వినోద్ పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ నేత కుటుంబానికి పరామర్శ

జనగామ రూరల్ : మండలంలోని గానుగుపహాడ్‌కు చెందిన మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా తండ్రి ఖాసీం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల కళింగరాజు యాదవ్, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్లు గాడిపల్లి ప్రేమలతారెడ్డి, బాల్దె సిద్ధిలింగం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, మండల కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు శాసబోయిన శ్రీనివాస్, కొర్ర కాల్‌రాం, కరుణాకర్ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ మండల విస్తృత సమావేశం

పాలకుర్తి, ఏప్రిల్ 15 : ఈ నెల 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరుగనున్న నేపథ్యంలో బుధవారం మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్థానిక సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. దీనికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల పార్టీ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

అనాథవృద్ధ శరణాలయంలో నిత్యావసరాలు పంపిణీ

వృద్ధులకు నిత్యావసరాలు అందిస్తున్న ఏల యాదగిరి

దేవరుప్పుల, ఏప్రిల్ 15: మండలంలోని సీతారాంపురం ప్రేమసదనం అనాథ వృద్ధ శరణాలయంలో ప్రముఖ వైద్యుడు ఏల యాదగిరి నిత్యావసరాలు పంపిణీ చేశారు. మంగళవారం శరణాలయంలో ఆయన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం శరణాలయానికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రతి నెలా వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి బీపీ, షుగర్ మాత్రలు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏల సుందర్, సామ్రాట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

పాంనూర్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

తిమ్మాపూర్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రజతోత్సవ సభకు వేలాదిగా తరలివెళ్లాలి

బీఆర్ఎస్ సన్నాహక సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 15 : ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పాంనూర్‌లో పార్టీ గ్రామ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ రజతోత్సవ మహాసభకు నియోజకవర్గం నుంచి 30 వేల మందికిపైగా ప్రజలను తరలించాలని కోరారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు,420 హామీలు అమలు కానితీరుపై ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం మండలంలోని ఇప్పగూడెం, అక్కపల్లిగూడెం, రంగరాయగూడెం, కోమటిగూడెం, తానేదార్‌పల్లి, విశ్వనాథపురం, నమిలిగొండ, కొత్తపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య శ్రేణులతో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. జన సమీకరణపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేశ్, చీఫ్ ఆర్గనైజర్ ఇనుగాల నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు సురేశ్, మల్లేశం, పరశురాములు, చట్ల యాకయ్య, సంపత్ రెడ్డి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, గోవిందు అశోక్, కోల హరికృష్ణ, ఆగారెడ్డి, బోయిని కుమార్, ధర్మయ్య, పనికర హరికృష్ణ, కల్యాణ్, యార రమేశ్, దాసి నర్సయ్య పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని పార్టీ మండల ఇన్‌చార్జి పసునూరి మహేందర్ కోరారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్, సూరారం, తీగారం, హిమ్మత్‌నగర్, షాపల్లి, తమ్మడపల్లి(జీ), ఒబులాపూర్ గ్రామాల్లో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులతో సమన్వయ కమిటీ సమావేశాలను నిర్వహించారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి పసునూరి మహేందర్, పరిశీలకులు మారపాక రవి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశానుసారం మండలంలోని ఆయా గ్రామాల్లో సమన్వయ కమిటీ సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో రజతోత్సవ మహాసభకు హాజరై విజయవంతం చేయాలని మహేందర్‌రెడ్డి, మారపాక రవి కోరారు. ఈ కార్యక్రమాల్లో క్లస్టర్ ఇన్‌చార్జిలు గబ్బెట బుచ్చయ్య, యార సోమిరెడ్డి, కడారి శంకర్, పెంతల రాజ్ కుమార్, ఎండీ నజీర్, మారెపల్లి కర్ణాకర్, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలం నుంచి వేలాదిగా తరలివెళ్లాలని పార్టీ మండల ఇన్‌చార్జిలు వై కుమార్ గౌడ్, ఆకుల కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని కుర్చపల్లి, గోవర్ధనగిరి, మల్లంపల్లి, కోమల్ల, శివాజీనగర్, అయ్యవారిగూడెంలో మంగళవారం సన్నాహక సమావేశాలు నిర్వహించి సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మండలం నుంచి రెండు వేల మందిని సభకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, యూత్ మండల అధ్యక్షుడు దుబ్బాక హరీశ్‌గౌడ్, లోకుంట్ల సృజన్, యాకన్న, ముప్పిడి సాంబ, బాలరాజు, దొనికెల రమాదేవి, మమత, రమ్య పాల్గొన్నారు.

జరసం నూతన కమిటీ ఎన్నిక

సురేశ్

మనోజ్‌కుమార్

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 15 : జనగామ రచయితల సంఘం (జరసం) నూతన కమిటీ సోమవారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా నక్క సురేశ్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం మనోజ్ కుమార్‌తో పాటు పలువురు కవులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎన్నికల నిర్వాహకులుగా సీనియర్ కవులు కొలిపాక బాలయ్య, లగిశెట్టి ప్రభాకర్, రెడ్డి రత్నాకర్‌రెడ్డి వ్యవహరించారు. రెండేళ్ల కాలపరిమితితో ఈ కమిటీ పనిచేస్తుందని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కవులు జోగు అంజయ్య, పొట్టబత్తిని భాస్కర్, కోడం కుమారస్వామి, అయిలా సోమనర్సింహాచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, జీ కృష్ణ, సాంబరాజు యాదగిరి, గూటం రమేశ్, డాక్టర్ వేముల సదానందం, రేణుకుంట్ల మురళి, ఎండీ అఫ్జల్, కన్నారపు శివశంకర్, డాక్టర్ మోహన కృష్ణ భార్గవ, అంజయ్య, లక్ష్మణ్ గౌడ్, చీటూరు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

భూ భారతిపై ప్రజలకు అవగాహన కల్పించాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 15 : భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా 12 మండలాలకు చెందిన తహసీల్దార్లు, ఎంపీడీవోలతో భూ భారతి–కొత్త ఆర్‌వోఆర్ (రికార్డు ఆఫ్ రైట్స్) చట్టం, ఆహార భద్రత కార్డుల పరిశీలన ప్రక్రియపై గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి–కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. రికార్డులో తప్పుల సవరణతో పాటు రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల అప్పీల్ వ్యవస్థ వంటి అంశాలు కీలకంగా ఉన్నాయని సూచించారు. రోజుకు రెండు మండలాల్లో భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూములకు సంబంధించిన పహాణిలను ఆన్‌లైన్‌లో మాత్రమే కాకుండా హార్డ్ కాపీలను కూడా అత్యంత జాగ్రత్తగా భద్రపర్చాలని కోరారు. కొత్త ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు) పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో ఇప్పటి వరకు ఐకేపీ, పీఏసీఎస్ ద్వారా 162 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, కలెక్టరేట్ ఏవో మన్సూరీ, డీఏవో రామారావు నాయక్, డీసీఎస్‌వో సరస్వతి, డీఆర్డీవో వసంత, డీఎం హతీరామ్, డీసీవో రాజేందర్‌రెడ్డి, ఏసీఎస్ వో ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

పాలకుర్తిలో ఎంపీడీవోకు నోటీస్ ఇస్తున్న జీపీ సిబ్బంది

పాలకుర్తి/లింగాలఘనపురం, ఏప్రిల్ 15 : గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేకుంటే ఈ నెల 19వ తేదీ నుంచి సమ్మె చేస్తామని యూనియన్ మండల అధ్యక్షుడు ధరావత్ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పాలకుర్తిలో ఎంపీడీవో, ఎంపీవోకు సమ్మె నోటీసులను అందజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల జీపీ కార్మికులు సమ్మెలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుండెమెని కుమార్, సామా యాదిరెడ్డి, ముజిబ్, బొర్రాం రాజు, పరంజ్యోతి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా లింగాలఘనపురంలో గ్రామపంచాయితీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు తిప్పారపు యాకూబ్, ఉపాధ్యక్షుడు ఇట్టబోయిన మహేందర్ మంగళవారం ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఎంపీవో రఘురామకృష్ణకు సమ్మె నోటీసులిచ్చారు. జీపీ కార్మికుల వేతన బకాయిలను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసింహులు, రేణుక, కనక రాజు, సందీప్ పాల్గొన్నారు.

నేడు హైదరాబాద్‌లో సమావేశం

బచ్చన్నపేట : గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని జీపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల నర్సింహులు కోరారు. దీనిపై మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని బుధవారం ఉదయం 8 గంటలకు హైదరాబాద్‌లో కలువనున్నట్లు వెల్లడించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్‌జీవో భవన్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం ఉంటుందని తెలిపారు. దీనికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బాధ్యులు బుధవారం తెల్లవారుజాము వరకే రావాలని సూచించారు. జీవో నంబర్ 51 రద్దు, కారోబార్, బిల్‌కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్, పంచాయతీ ఉద్యోగులను పర్మినెంటు చేయాలనే డిమాండ్లతో మంత్రికి వివరించనున్నట్లు నర్సింహులు తెలిపారు.

అక్కపల్లిగూడెంలో ఉపాధి హామీ పనులు భేష్

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 15 : మండలంలోని అక్కపల్లిగూడెంలో ఉపాధిహామీ పనులు బాగున్నాయని సెస్ (సెంటర్ ఫర్ ఎకనామిక్ స్టాటిస్టికల్ స్టడీస్) రాష్ట్ర డైరెక్టర్ రేవతి అన్నారు. దీనికి సంబంధించిన వివరాలను పంచాయతీ కార్యదర్శి అవినాష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో ఉపాధి హామీ పనులతో చేపట్టిన పనులను రేవతి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో నిరుపయోగంగా ఉన్న భూములను ఉపాధిహామీ పనుల ద్వారా రైతులకు ఖర్చు లేకుండా ఎక్కువ విస్తీర్ణం సాగులోకి తీసుకొచ్చారని వివరించారు.

ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న రేవతి

జిల్లా కోర్టు జడ్జిగా ప్రతిమ

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 15 : జనగామ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బీ ప్రతిమను నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు జిల్లా జడ్జిగా విధులు నిర్వర్తిస్తున్న డీ రవీంద్రశర్మను హైకోర్టు రిజిస్ట్రార్‌గా (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 15 : వాతావరణ మార్పులతో వర్షాలు కురిసే అవకాశమున్నందున రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యంను తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యా శిరీష్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని సముద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్ కవర్లను అందించామని, అమసరమైతే మరిన్ని అందిస్తామన్నారు. రైతులు నష్టపోకుండా, అమ్మిన ధాన్యానికి డబ్బులు వెంటనే చెల్లించడమే కాకుండా మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో మగ్దూం, ఇనుగాల వెంకట్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ భాస్కుల కిరణ్, మాజీ సర్పంచ్‌లు గుండె విమలనర్సయ్య, తాటికొండ కుమారస్వామి, రజాక్, చీమల కిరణ్, సత్తిరెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పొష్టికాహారంతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

కోమల్లలో అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

తరిగొప్పుల అంగన్‌వాడీ సెంటర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న తల్లులు

రఘునాథపల్లి, ఏప్రిల్ 15: పొష్టికాహారంతోనే చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఏఎన్ఎం సంధ్యారాణి అన్నారు. మండల కేంద్రంతో పాటు కోమల్లలోని అంగన్‌వాడీ సెంటర్లలో మంగళవారం పోషణ పక్షం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పిల్లల ఎదుగుదలపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. చిన్నారులకు కోడిగుడ్లు, చేపలు, ఆకుకూరలు, పప్పుదినుసులను ఎక్కువ మొత్తంలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అరుణ, ఫాతీమా భేగం, సుప్రియ, తల్లులు, లావణ్య, కల్పన, అనుషా పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : అంగన్‌వాడీ సెంటర్లలో అందించే పొష్టికాహారంతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని వైద్యాధికారి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం పోషణ పక్షం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పిల్లల ఎదుగుదలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సెంటర్లలో ఇస్తున్న పొష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలలు ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రంలోని తొమ్మిది, ఆరో నంబర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ పక్షోత్సవాలను అంగన్‌వాడీ టీచర్లు కే సునిత, మునిగల రాణి నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ సంధ్యారాణి మాట్లాడుతూ పోషణ ట్రాకర్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దీనిని లబ్ధిదారులు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గొనెల గట్టమ్మ, భాస్కర్, మోహన్, పిట్టల సాంబరాజు, గొనెల పూజిత పాల్గొన్నారు.

జనగామ వాసికి దళితరత్న అవార్డు

అవార్డు అందుకుంటున్న వెంకటేశ్

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 15 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ అంబేద్కరీయుడు బొట్ల వెంకటేశ్‌కు రాష్ట్ర ప్రభుత్వం 'దళితరత్న' అవార్డును ప్రదానం చేసింది. రెండు దశాబ్దాలుగా అంబేద్కర్ భావజాలాన్ని క్షేత్రస్థాయిలో వ్యాప్తి చేయడంలో నిరంతరం కృషి చేస్తున్నట్లు వెంకటేశ్ పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి అవార్డు అందజేసిన మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర చైర్మన్ ఇటుక రాజు, చెరుకు రాంచందర్, మేడి పాపయ్య, దైద శ్యామ్ సుందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న వెంకటేశ్‌ను దళిత, గిరిజన ప్రజా సంఘాల నాయకులు అభినందించారు.

బొల్లపల్లి శ్రీనివాస్‌కు దళితరత్న అవార్డు



అవార్డును అందుకున్న శ్రీనివాస్

రఘునాథపల్లి ఏప్రిల్ 15 : మండలంలోని కోమల్లకు చెందిన బొల్లపల్లి శ్రీనివాస్ దళిత రత్న అవార్డుకు ఎంపికైనట్లు అంబేద్కర్ జయంతి ఉత్సవకమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో అవార్డును శ్రీనివాస్‌కు అందించారని ఆయన తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ తన సేవా కార్యక్రమాలను గుర్తించి ఉత్సవ కమిటీ ఈ అవార్డును అందించడం ఆనందంగా ఉందన్నారు.

జీడికల్ హుండీ ఆదాయం రూ.1.42 లక్షలు

లింగాలఘనపురం, ఏప్రిల్ 15 : మండలంలోని జీడికల్ సీతారామచంద్రస్వామి ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కించారు. హుండీల ద్వారా రూ.1,42,859 సమకూరిందని ఆలయ ఈవో వంశీ తెలిపారు. ఆలయంలో గత డిసెంబర్ 4 ఏర్పాటు చేసిన హుండీలను లెక్కించామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, పూజారులు మురళీకృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ఏలె నరసింహమూర్తి, డైరెక్టర్లు ఉడుగుల వెంకన్న, మోటె శ్రీశైలం, తుపాకుల వెంకటేశ్వర్లు, మంద శ్రీధర్‌రెడ్డి, బాచిరెడ్డి, సిబ్బంది భరత్‌కుమార్, మల్లేశ్, సందీప్ పాల్గొన్నారు.

రాజకీయ బ్రోకర్లు యాకాంతారావు, రాఘవరావు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకుర్తి, ఏప్రిల్ 15: పూటకో పార్టీ మార్చే రాజకీయ బ్రోకర్లు యాకాంతారావు, రాఘవరావు అని, అలాంటి వారి మాటలు పాలకుర్తి ప్రజలు నమ్మరని బీఆర్ఎస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు గర్వందుల మల్లేశ్, జోగు గోపీ అన్నారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావును విమర్శించే అర్హత వారికి లేదన్నారు. రాజకీయ జన్మనిచ్చిన దివంగత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావుకు నమ్మక ద్రోహం చేసిన ఘనత యాకాంతారావు, రాఘవరావుదని మండిపడ్డారు. మాజీ మంత్రి దయాకర్‌రావు వెంట తిరిగి పార్టీకి వెన్నుపోటు పొడిచిన చరిత్ర వారిదని పేర్కొన్నారు. వీరిని నమ్మితే పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రూన్సీరెడ్డికి శంకరగిరి మాన్యాలు తప్పవని హితవు పలికారు. రాఘవరావు ఊళ్లో కనీసం వార్డు సభ్యుడిగా కూడా గెలవలేరన్నారు. డిపాజిట్లు పెట్టుకుని పబ్బం గడుపుతాడన్నారు. యాకాంతారావు భూ కబ్జాలకు మారుపేరని, సర్పంచ్‌గా ఉన్నప్పుడు ఆక్రమాలకు పాల్పడ్డాడన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావును విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు లకావత్ సురేశ్‌నాయక్, వెంకట్ నాయక్, శ్రావణ్‌కుమార్, సంపత్‌రెడ్డి, లకావత్ నాగరాజు, గ్యార సిద్ధార్థ పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సంక్షేమానికి కృషి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 15 : హమాలీ కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని సీఐటీయూ అనుబంధ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో హమాలీ కార్మికుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. రాములు మాట్లాడుతూ హమాలీ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నదని విమర్శించారు. వచ్చే నెల 20వ తేదీన కేంద్ర కార్మిక సంఘాలన్ని కలిసి దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో హమాలీ కార్మికులు దీనిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యాటల సోమన్న, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు, కార్యదర్శి సుంచు విజేందర్, కోశాధికారి అన్నెబోయిన రాజు, భాస్కర్, మధు, నర్సింహ, సురేశ్, సిద్ధిరాములు, కనకయ్య, మల్లయ్య, నర్సింహులు, పీ కనకయ్య, శ్రీను, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, ఏప్రిల్ 15: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఉప్పుల సోమయ్య, అంజయ్య తల్లి ఉప్పుల నర్సమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకుడు ఏల సుందర్ నేతృత్వంలో పలువురు మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి జోగు అయిలమల్లు, నాయకులు జోగు సోమనర్సయ్య, చింత యాదగిరి,